


చిరునవ్వుతో విచ్చుకొనే పెదవులు, ముగ్ధత్వం ఉట్టి పడే చూపులు, అణువణువునా లావణ్యం తొణికిసలాడే శరీరం. అవన్నీ ఆడదాని సొత్తు. అందుకే ప్రకృతి వనితా విహారమైంది.

అనుభూతి పరంపరలను అనుభవిస్తున్నాడే గాని విజ్జిబాబు ఆలోచనలన్నీ విరిమల్లెల దండలై ఆమెను అలంకరిస్తున్నాయి.

శ్రీనిజ ఎంత చక్కనైన అమ్మాయి....ఆ చక్కదనానికి ఆ వ్యక్తిత్వం ఓ తాలింపు. అందాలు మావి...ఆనందం మీది అంటూ ఆమె స్నేహం తనకి ఎంతటి స్థాయిని చేకూర్చింది.

ఒకనాడు కాలాన్ని బంధించినవారు, మరోనాడు ఆ కాలానికి బందీలై పోతుంటారు. ఇది సృష్టి సహజం. వారు మౌనం పాటించినా కాలం మాత్రం వారి కోసం ఎన్నడూ ఆగదు.

ఒకసారి విజ్జిబాబు మనస్సు మూడు సంవత్సరాల వెనక్కి పరుగులు తీసింది.

* * *

ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన తరువాత తణుకు పాలిటెక్నిక్ కాలేజీలో సీటు సంపాదించాడు విజ్జిబాబు. అంతవరకు అమ్మ ఆలన తప్ప ఇంకేమీ తెలియని అతను తొలిసారిగా పొరుగూరు వచ్చి ప్రొఫెషనల్ కోర్సులో చేరక తప్పింది కాదు. అమ్మానాన్నల పూర్వకాలపు పెంపకంలో పెరిగిన విజ్జిబాబు, ఈ నాటి కుర్రకారుతో పోటీ పడలేక 'ఆడ్‌మాన్'గా మిగిలిపోయాడు. చెవికి పోగులతో, సమ్మర్ క్రాఫ్‌తో, నలిగిన బట్టలతో తిరిగే ఆ జడపదార్థాన్ని ర్యాగింగ్ చేయడానికి సీనియర్స్ ఒకరిని మించి మరొకరు పోటీపడ్డారు.

నాన్న భానుమూర్తి కాలం చేసిన తరువాత తనకు అమ్మ, అమ్మకు తను. బిడియంతో జనాలలో ఇమడలేక దూరదూరంగా జరుగుతూ ఉంటే అక్కడి ఇంగ్లీషు చదువు కూడా తనని వెక్కిరించసాగింది. ఫలితంగా మొదటి సంవత్సరం అత్తెసరు మార్కులతో పాసయ్యాడు. సెలవు దొరికితే సొంత ఊరు పారిపోవాలనుకునే తనకు, చదువు మీద అసలు ధ్యాసే ఉండేది కాదు.

రెండో సంవత్సరంలో ప్రవేశించిన విజ్జిబాబు, 'న్యూ ఎంట్రెంట్స్'కి సీనియర్ అయినా, అతని పద్ధతిలో మార్పు ఏమీ రాలేదు. ఐసోలేటెడ్‌గా వుండే విజ్జిబాబుకు అందరిలో ఫ్రీగా తిరగాలంటే ఏదో భయం, గిల్టీనెస్, ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ ఫీలయ్యేవాడు.

చివరికి తను అద్దెకుంటున్న ఇంటి ఓనర్సు మంచివారే అయినా వారితో కూడా ముభావంగా ఉండేవాడు. వారమ్మాయి కమలతో మాట్లాడాలన్న మొహమాట పడేవాడు. కమల మొదటి సంవత్సరం డిప్లొమా కోర్సులో చేరింది. ఆమె తనకు జూనియర్, కమల క్లాస్‌మేట్ శ్రీనిజ.

శ్రీనిజ కమల ఇంటికి వచ్చిపోతుంటే తనకు తెలియకుండానే విజ్జిబాబు కళ్ళు ఆమె కోసం వెదికేవి. అతన్ని చూసి నవ్వుకొనే ఆమె అప్పుడప్పుడు ఆట పట్టించేది. ఆమె చాకులాంటి వ్యక్తిత్వం, సొగసైన మాట తీరు అతణ్ణి ఎక్కడికో తీసుకుపోయేవి.

"కళ్ళు వెళ్ళే చోటికి మనసు వెళ్ళకూడదు,
మనసు వెళ్ళే చోటికి మనిషి వెళ్ళకూడదు"

జీన్స్‌ప్యాంట్, టీషర్ట్‌తో ఉన్న శ్రీనిజ విజ్జిబాబు వినేలా చెప్పిన కొటేషన్ విని అదిరిపోయాడు. ఆమె తనని ఆట పట్టిస్తున్నా ఉడుక్కోక ఆనందపడే తనలో ఏదో మార్పు కనిపిస్తోంది.

'లైన్ వేద్దామంటే జీన్స్ వేసుకునే మగాడే కరువయ్యాడు. అంతా బోర్." రోజ్ కలర్ చుడీదార్‌లో గులాబిలా వున్న ఆమె మాటలు వింటుంటే అతనికి పౌరుషం వచ్చింది. మర్నాడే జీన్స్ ప్యాంట్‌తో ఆమెకు ప్రత్యక్షమయ్యాడు.

"మంచి హెయిర్‌స్టైల్‌తో, టీషర్ట్ వేసుకొనే

హ్యాండ్సమ్ పర్సనాలిటీ ఒక్కటీ దొరకడం లేదు.” మరుక్షణమే ఆమె కోరిన గెటప్‌కి షిఫ్టు అయిపోయాడు. ఇక ఆశ్చర్యపోవడం ఆమె వంతయింది.

“మోపెడ్ మీద తిరిగే అబ్బాయిలంటే అమ్మాయిలిష్టపడతారు. కాని కమలా! టేస్ట్ గల మగాడు ఒక్కడూ దొరకడం లేదు.” విన్న విజ్జిబాబు వారం రోజుల్లో అమ్మని పోరుపెట్టి మోపెడ్ కొన్నాడు. మొత్తానికి శ్రీనిజకి అతని పట్ల వున్న చులకన భావం స్థానంలో ఏదో తీయని, మధురమైన భావన కదలాడుతోంది. రోజూ అతనికోసం కావాలని కమల వంక పెట్టి వాళ్ళింటికి వెళ్ళేది. కొత్త కొత్త డ్రెస్‌లతో నీట్‌గా పర్సనాలిటి మెయిన్‌టెన్ చేస్తూ, శ్రీనిజ కోసం ఎదురు చూడడం విజ్జిబాబుకి అలవాటయిపోయింది.

ఓ రోజు ధైర్యం చేసి అడిగాడు ‘కాలేజ్ దగ్గర డ్రాప్ చేస్తాను. వస్తావా?’ అని. కాదనలేదామె. చివరికి శ్రీనిజని ఆమె రూం నుంచి కాలేజీలో డ్రాప్ చేయడం, మరల కాలేజీ నుంచి ఆమె ఉంటున్న ఇంటి దగ్గర దించడం అతని ప్రధాన దినచర్య అయిపోయింది.

“కాలం చెక్కిలిపై ఘనీభవించిన ఓ మంచు మొగ్గలా నీ రూపం నా హృదయంలో చిక్కబడింది. నీ చిరునవ్వులే త్రైటల్లిత హారాలై నన్ను వరించవస్తుంటే, నేనెవరో మరువ వలసి వస్తుంది.” భావావేశంతో చెప్పుకుపోతున్న విజ్జిబాబు మాటల్ని వింతగా వింటోంది.



## ఎక్స్‌పోజింగ్ చెయ్యడం కరెక్టే

ఈ మాట అన్నది ఎవరో కాదు సెక్సీ క్వీన్ రమ్యకృష్ణ. నిర్మాతలు మాకు అందచందాలు ఆరబొయ్యేటానికే డబ్బులు ఇస్తున్నారు కానీ, నటించడానికి కాదు. కాబట్టి ఎక్స్‌పోజింగ్ చెయ్యడం కరెక్టే అంటోంది అందాల భామ రమ్యకృష్ణ. హీరోయిన్లకు నటనతో పని లేదు. నేనింతకాలం ఫీల్డ్‌లో నిలబడటానికి కూడా అదే కారణం అని నిర్భయంగా చెబుతోంది. నిజమే కదా?



“విజ్జీ! తప్పటడుగులు వేసే ఈ వయసులో మనం తప్పుటడుగ్గులు వేయకూడదేమో!” మనసు తన ఆలోచనల్ని అణగద్రొక్కేస్తోంది. అసలే ఏకాంతవాసం, టీనేజర్లు. వారి మనసులు చేసే మారాం ముందు విద్య ఇచ్చిన వివేకం విస్తుబోతోంది.

“శ్రీనీ! ఆరాధన అందరి జీవితాలలో అంకురించదు. ఎక్కడో కాని అది అరుదు. అంకురించినపుడు ఒక వ్యక్తినే ఆరాధించడం జరుగుతుంది. ఆ ఆరాధనే ప్రేమ అని పాశ్చాత్య సంస్కృతి అంటుంది. ఆ ప్రేమ వారి సంస్కారానికి అనుగుణంగా భౌతిక పరమైనది. కానీ ఆరాధనని నేడు వాడబడుచున్న ప్రేమ అనే పదంతో పోల్చడం సరి కాదు” చెప్పుకుపోతున్న అతని మాటల్ని అపురూపంగా వింటోంది ఆమె.

మనసు వాంఛించే సుమాగమం, భావసమ్మేళనలు మిశ్రితమై వారి మధ్య మైనం కమ్మింది ఒక్కసారి.

“హృదయ స్పందన లేనినాడు ఈ జగత్తంతా అంధకార బంధురమై కళాకాంతులు లేక వెలవెలబోతుంది. సౌందర్య పిపాసకు, కళాతృష్ణకు మూలరూపమే ఈ స్పందన. ఈ హృదయ స్పందన లేనినాడు మనిషిలోని మనో సౌందర్యం తుడుచుకొని పోతుంది.”అనర్గళంగా చెబుతుంటే అతనిలో కొత్త స్నేహితుణ్ణి చూస్తోంది శ్రీనిజ.

## అంత్రా ఆవేదన

రాముజీ అదేనండీ రామ్‌గోపాల్ వర్మ నాకు వెలివిషర్, అంతే తప్ప మా ఇద్దరికీ ఎటువంటి సంబంధమూ లేదు అని అంత్రామాలీ ఆవేదన వ్యక్తపరుస్తోంది. మా ఇద్దర్నీ గురించి ప్రేక్షకులు ఏమనుకున్నా పర్వాలేదు అంటోంది. దాన్ని గురించి నేను పట్టించుకోను అని చెబుతోంది. రామూ డబ్బుతోపాటు మంచి కంపెనీ కూడా ఇస్తుంటే ఎందుకు జనాల గురించి పట్టించుకోవడం అని బాలీవుడ్ ప్రముఖులు అంటున్నారు.

“విజ్జీ! జీవితపు విలువల్ని పెంచేది చదువు అనుకుంటే, మానవతా విలువల్ని చాటి చెప్పేది సంస్కారం. సంస్కారం అనేది కట్టుబట్టల్లో మాట్లాడే మాటల్లో చూపిస్తేగాదు, వాటిని చేతల్లో చూపించాలి. మొదటిసారి చూసినపుడు నీలోని అమాయకత్వపు ఛాయల్ని చూసి స్పందించిన మాట వాస్తవమే కాని, ఇపుడు నీవంటే నాకు అభిమానం. కారణం నా మాటలకు ఉడుక్కోని నీవు స్పందించిన తీరు. మనది వ్యామోహానికి లోనయ్యే వయసు. ఆకర్షణ మనిద్దరి మధ్య సహజం. ఒక విధంగా నేను కూడా దానికి అతీతురాలిని ఏమీ కాదు. కానీ నీ మైండ్ హోమ్ సిక్‌నెస్ నుంచి డైవర్ట్ కావాలి. ఎందుకు వచ్చి ఈ కాలేజీలో చేరావో గుర్తించాలి. మంచిగా చదివి రిజల్ట్సు సాధించాలి. హోమ్ సిక్ ఉండకూడదని నేను అనటం లేదు కాని మనకిప్పుడు చదువు ముఖ్యం. ఈ బాధ్యతల్ని నువ్వు సవాళ్ళుగా తీసుకోవాలి, అప్పుడే మనవారు మనల్ని ప్రేమించగలుగుతారు. ఈ సంవత్సరం నీవు క్లాస్ ఫస్ట్‌గా రావాలి. స్వతహాగా నీవు తెలివైన వాడివి, వాటికి పదును పెట్టు. అప్పుడే నీలో మంచి స్నేహితుణ్ణి చూడగలుగుతాను.”

“థాంక్స్! నీ ప్రేరణని ఓ ఛాలెంజ్‌గా తీసుకొంటాను.”

“విజ్జీ! నీతో స్నేహమయి కొన్ని నెలలైనా నా గురించి నీకెప్పుడూ చెప్పలేదు. నీకు లాగే నాకు నాన్న లేడు, ఉన్నది ఒక్క అమ్మ. నాకు ఓ బావ. మా మేనమామ కొడుకు. నాకు బావంటే ఇష్టం. ఎప్పటికైనా పెళ్ళి అవసరం వస్తే అతనే నా లైఫ్ పార్టనర్. కానీ ఓ మంచి మిత్రునిగా నీ స్నేహం

కలకాలం కోరుకుంటాను."

విజ్జిబాబులో ఏదో తెలియని భావావేశం. ఎవరో గుండెలు నులిమేస్తున్నట్లు, ప్రాణాలు తోడేస్తున్నట్లు ఆవేదనతో సతమతమయ్యాడు. ఎవరో ఆ బావ...అతను ఎంతటి అదృష్టవంతుడు. వంధ్యశిల లాంటి తనను కరిగించిన ఆమె తోడులేని ఈ బ్రతుకు ఎందుకు? ఇక అతని చదువు ఆగిపోలేదు. ఫస్టియర్‌లో ఆఖరి వరుసలో చివరి ర్యాంక్‌లో ఉన్న తను నెమ్మదిగా రెండో సంవత్సరంలో క్లాస్‌ఫస్ట్ స్థాయికి ఎదిగాడు. చదువులో, ఆటపాటల్లో అలసి చతిగిలబడుతున్న ప్రతిసారీ "మా బావ నీకంటే అందగాడు, నీకంటే హ్యాండ్సమ్‌గా స్లిమ్‌గా ఉంటాడు. అందుకే అతనంటే నాకు లవ్, ఎఫెక్షన్. తనతోటే నా ఎమోషన్స్. నా సర్వస్వం మా అత్త కొడుకే. కానీ నీ స్నేహం నాకు కావాలి, అదీ అతన్ని అన్ని విధాలా అందుకొని, ఆ స్థాయికి చేరినప్పుడు."

శ్రీనిజ కవ్వింపు ధోరణి, సెకండ్ ఇయర్‌లోని క్లాస్ ఫస్ట్ స్థాయి నుంచి ఫైనల్ ఇయర్‌లో స్టేట్ ఫస్ట్ స్థాయికి తీసుకెళ్ళింది. ఆ శుభవార్త ఆమెకు చెప్పి మంచి పార్టీ ఇవ్వాలి. ఎలాగైనా తన మనసులో మాట ఆమె ముందుంచాలి. జీవితం ఫలించాలంటే దానిని పంచుకొనే అర్ధాంగి అవసరం. అది శ్రీనిజ అయితే ఎంత బాగుంటుంది? ఆమె కోరినట్లు తను కష్టపడి ర్యాంక్ సాధించలేదా! ఆమె పరిచయంతో తనలో ఎంత మార్పు? మత్తుగా ఆమె పిలిచింది....మధురంగా తాను పలికాడు. లేకపోతే మనసులో మర్మం లేకుండా తనలో మార్పు తీసుకొచ్చి ఎందుకు వాస్తవాన్ని అలవాటు చేసింది.

* * *

వాస్తవంలోకి వచ్చిన విజ్జిబాబుకి ఎదురుగా తనది కాని తన నేస్తం కనిపించింది. అసలు జీవితంలో ఆమెను నింపుకున్న గుండెలో మరొకర్ని నిలుపుకోగలడా...నెవ్వర్, కానీ ఆమెకు ఆమె బావ...ఎంత అదృష్టవంతుడు...తాను ఎంత ధురదృష్టవంతుడు

"విజ్జీ! నీవు డిప్లొమా ఫైనల్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించినందుకు మనసారా అభినందిస్తున్నాను. ఈ సందర్భంలో నీకు చిన్న పార్టీ ఇవ్వాలనుకుంటున్నాను. అదీ ఇక్కడ కాదు, మా ఊరిలో, మా ఇంటిలో.

* * *

"అమ్మా! బావ వచ్చాడే!"

వైధవ్యంతో లేమి బాధలతో సతమతమవుతున్న శ్రీనిజ తల్లిని చూస్తుంటే ఎక్కడో చూసినట్లు విజ్జిబాబు మనసు చెబుతోంది...కానీ ఎక్కడా చూసిన జ్ఞాపకం లేదు.

"ఈవిడ మా అమ్మ, కామేశ్వరి."

"నమస్కారమండీ!"

"నమస్కారం బాబూ!" ఆమె కళ్ళల్లో లీలగా ఏదో మెరుపు కనిపిస్తోంది.


"ఏమిటి శ్రీనిజ బావ వచ్చాడే అంటుంది" ఏమీ అర్థం కావడం లేదు విజ్జిబాబుకి.

వాత్సల్యంతో కన్నార్పకుండా కామేశ్వరమ్మ అతనివైపే చూస్తున్నారు.

విజ్జిబాబులో తన అన్నయ్య భానుమూర్తి ఎంత స్పష్టంగా కనిపిస్తున్నాడు. ఎప్పుడో పది సంవత్సరాల క్రితం కాలం చేసిన తన అన్నయ్యను ఇంత కాలానికి తిరిగి తన మేనల్లుడులో చూస్తున్నారావిడ.

విజ్జిబాబుకి ఏమీ అర్థం కావడం లేదు. మాటలు కరువైన మనసుతో కన్నార్పకుండా ఆపేక్షగా తనవైపు చూస్తున్న ఆవిడని వింతగా చూశాడు. చివరికి అతనికి ఏదో స్ఫురించింది.

ఆ స్ఫురణ ఎంతో ఆనందాన్ని తెచ్చి పెట్టింది.




సందేహం లేదు...అదే పోలిక...అదే రూపు...అదే మాట తీరు, అంతా తన తండ్రే, ఒక్కసారి ఆవిడ ముఖంలో తన నాన్న కనిపించాడు.

విజ్జిబాబుకి సంతోషం వరదలై ప్రవహించింది.

"అ...త్త...య్యా!"

"అవును బాబూ! మీ నాన్న భానుమూర్తి నాకు స్వంత అన్నగారు."

"అంటే మీరు నాకు మేనత్త" నోట మాట రావడంలేదనికి.

"ఇది కాలేజీలో చేరగానే నిన్ను చూసి నీ గురించి అంతా చెప్పింది. తన మేనమావ పోలికల్ని నీలో చూసి, మీ వివరాలు తెలుసుకుంటే, చివరికి నీవు దాని మేనమావ కొడుకు అని నిర్ధారణ అయ్యింది. నేను మీ అమ్మ చిన్న చిన్న స్పర్ధలతో మీరు చిన్న పిల్లలుగా ఉండగానే మానసికంగా విడిపోయి దూరమయ్యాం. ఆ చిన్న చిన్న విభేదాలు చిలికి చిలికి గాలివానైపోవడంతో మన కుటుంబాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కానీ అన్నయ్య మీకు తెలియకుండా వచ్చిపోతూనే ఉండేవాడు. ఈతి బాధలతో సతమతమవుతున్న మమ్మల్ని ఎంతగానో ఆదుకునేవాడు. ఆ రోజుల్లో నాకు అమ్మా అని పిలిచినా, నాన్నా అని పిలిచినా అన్నయ్యే పలికేవాడు.

అన్నయ్య గతించిన తరువాత నేను ఎంతగానో కుమిలిపోయాను. మళ్ళీ వచ్చి వదినను కలవాలంటే ఎందుకో మనస్కరించలేదు. ఈ నాటికి నా మేనల్లుణ్ణి చూస్తున్నందుకు చాలా ఆనందంగా వుంది. నీవు స్టేట్ ర్యాంకుతో పాసయినందుకు చాలా సంతోషిస్తున్నాను. నిన్ను మనసారా దీవిస్తున్నాను. అదే అన్నయ్య ఉండి ఉంటే నిన్ను చూసి ఎంతగానో మురిసిపోయేవాడు.

భావం తెలియని భావోద్రేకంతో విజ్జిబాబు నోట మాట కరువయింది. "అంటే! ఇన్నాళ్ళూ నాకు నా బావంటే ఇష్టం. చాలా స్లిమ్‌గా వుంటాడు, అతనంటే నాకు లవ్ ఎఫెక్షన్, తనతోటే నా ఎమోషన్స్. ఎప్పటికైనా అతనే నా లైఫ్ పార్టనర్- శ్రీనిజ ఊహకు రూపం తనేనా!"

"ఏం బావా! ఇప్పటికైనా నా వాడు ఎవరో అర్థమయిందా, మా భాను మావ కొడుకు ఈ విజ్జిబావ." అమృత కలశమైన అతని హృదయంలో తామిరువురూ ఒక్కటైనట్లు, సుధా భాండం లాంటి తమ ఇరుకు కుటుంబాలు ఏకమై రాగరంజితమైనట్లు అనిర్వచనీయమైన అనుభూతి కలుగుతోంది.

❀